ప్రజాశక్తి
శనివారం 30 సెప్టెంబరు 2023
5
శ్రీకాకుళం

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

శ్రీకాకుళం లీగల్ : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు ఎరుకోల మురళీమోహనరావు పిలుపునిచ్చారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కిన్నెర థియేటర్ సమీపంలోని రోటరీ అర్బన్ క్లినిక్ సెంటర్‌లో రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్, జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు కళ్యాణ్ చక్రవర్తి, జనరల్ మెడిసిన్ వైద్యులు అన్నెపు సంతోష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో గుండెకు సంబంధించిన పరీక్షలతో పాటు షుగర్, బిపి, రక్త, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పలువురికి రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు సర్టిఫికెట్లను అందజేశారు. అభినందించారు. శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు మురళీమోహనరావు వెల్లడించారు.

సన్నాలు ఆవిష్కరణ ఆయన చలవే

హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ ముద్ర జిల్లా పైనా ఉంది. ఆయన ఆశయాలకు అనుగుణంగానే చాలాచోట్ల వరి పరిశోధనా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. అందులో భాగంగానే శ్రీకాకుళం మండలం రాగోలులో వరి పరిశోధనా స్థానాన్ని నెలకొల్పారు. పరిశోధనా స్థానం ఏర్పాటుతో కొత్తరకం వరి వంగడాలు, చీడపీడలు, తెగుళ్లను తట్టుకునే రకాలపై పరిశోధనలు చేసి మెరుగైన ఫలితాలను సాధిస్తోంది. వచ్చే ఏడాది ఈ స్థానం నుంచి ఆర్‌జిఎల్-7016 రకం విత్తనాలను విడుదల చేసేలా వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం కృషి చేస్తోంది. నైర వ్యవసాయ కళాశాలలోని భావి శాస్త్రవేత్తలకు పరిశోధనా పరిజ్ఞానం పెంపొందించడంలో దోహదపడుతోంది.



- **ఎం.ఎస్ స్వామినాథన్ సూచనలకు అనుగుణంగానే రాగోలు పరిశోధనా స్థానం ఏర్పాటు**
- **వచ్చే ఏడాది విడుదల కానున్న ఆర్‌జిఎల్ 7016 రకం విత్తనాలు**
- **మేలురకం వంగడాలు, విత్తనాలు అందించడంతో కీలకపాత్ర**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వరి, పప్పుధాన్యాల విత్తనోత్పత్తి కోసం 1956లో శ్రీకాకుళం మండలం రాగోలులో 30.75 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం సన్నాలుగా పేరొందిన ఆర్‌జిఎల్ 2537 రకం విత్తనాలు ఇక్కడ నుంచే 2005లో ఆవిష్కరణ అయ్యాయి. శ్రీకాకుళంతో పాటు విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో ఈ రకం సాగవుతోంది. ప్రతికూల పరిస్థితుల్లోనూ మంచి దిగుబడి వచ్చే రకాలను ఇక్కడ అభివృద్ధి చేస్తున్నారు. దోమపోటు, ఇతర తెగుళ్లను తట్టుకునే వంగడాల పరిశోధనలో రాగోలు వ్యవసాయ పరిశోధనా స్థానం తన పాత్ర పోషిస్తోంది. రబీలో అపరాల సాగు ముఖ్యంగా పొద్దుతిరుగుడు, మొక్కజొన్న సాగుకు అవసరమైన మెళకువలను రైతులకు అందిస్తున్నారు. నాణ్యమైన విత్తనాలను తయారు చేసి ఏపి సీడ్స్‌తో పాటు ప్రయివేట్ విత్తన కంపెనీలకు అందిస్తోంది. స్వామినాథన్ కలలు గన్న రైతుల ఆదాయం పెంచి ఖర్చు గణనీయంగా తగ్గించేలా సుస్థిర వ్యవసాయానికి అవసరమైన పరిశోధనలతో రాగోలు పరిశోధనా స్థానం విరాజిల్లుతోంది.

పలురకాల వంగడాలపై దోమపోటు ప్రభావంపై స్క్రీనింగ్

విడుదలకు సిద్ధంగా ఆర్‌జిఎల్ 7016

రాగోలు పరిశోధనా స్థానంలో ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ఆర్‌జిఎల్ 7016 రకం త్వరలో విడుదల కానుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. మధ్యస్థ సన్నాలుగా పంట రానుందని చెప్తున్నారు. ఉల్లి కోడును తట్టుకునేలా దీన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ సంస్థలు ఆమోదం తెలిపితే వచ్చే ఏడాది రైతులకు అందుబాటులోకి రానుంది.

పది రకాల వంగడాలపై ప్రత్యేక పరిశోధన

రాగోలులోని వరి పరిశోధనా స్థానంలో ప్రస్తుతం పది రకాల వరి వంగడాలను అభివృద్ధి చేస్తున్నారు. వాటిలో ఆర్‌జిఎల్ 2537తో పాటు ఆర్‌జిఎల్-1, 52, 1746, 1750, 2624, 2538, 2332, 1880, 11414 రకాలను పరిశోధిస్తున్నారు.

చీడపీడలు,తెగుళ్లపైనా అధ్యయనం

ఈ స్థానంలో పలురకాల వంగడాలను పరిశోధించి సంబంధిత సంస్థలకు నివేదికలను అందిస్తున్నాయి. కటక్‌లోని సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ రైస్ రీసెర్చ్ కేంద్రాల నుంచి వచ్చిన పలురకాల వంగడాలను ఇక్కడ పరిశోధించి దిగుబడి, చీడపీడలను తట్టుకునే అంశాలను పరిశీలించి వాటికి నివేదిస్తున్నాయి. వీటితో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వరి వంగడాల పరిస్థితిపైనా పరిశోధన చేసి నివేదికలు అందిస్తున్నాయి. సుమారు 580 రకాల వరి వంగడాలను ఒకేచోట చేర్చి వాటికి సుడిదోమ ఆశించేలా చేసి, ఎంతవరకు అవి తట్టుకుని నిలబడతాయో పరిశీలించి సంబంధిత రాష్ట్రాలకు వివరాలను అందిస్తున్నారు.

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను సహించం

- **ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు**
- **వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ బొత్స హెచ్చరిక**
- **నా మీద కూడా అసమ్మతి ఉంది : ధర్మాన కృష్ణదాస్**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించబోమని వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ హెచ్చరించారు. నగరంలోని అంబేద్కర్ కళావేదికలో వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల్లో జగన్ ముద్దు... ఎమ్మెల్యేలు వద్దంటూ చేస్తున్నారని, ఇది నాన్సెన్స్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమని, ఇబ్బందులు ఉంటే పార్టీ పెద్దల దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్టీలో ఎవరేం చేస్తున్నారో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దగ్గర సమాచారం ఉందన్నారు.

పార్టీలో కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొచ్చని, దాన్ని ఆసరాగా తీసుకుని రోడ్డెక్కుతామంటే క్షమించేది లేదని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో జిల్లాలో రెండు సీట్లలో ఓడిపోయామని, ఈ ఎన్నికల్లో వాటినీ గెలుచుకోవాలన్నారు. పార్టీలో అందరూ సంయమనం పాటించాలని సూచించారు. రాష్ట్రంలో కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న పరిస్థితులను అంతా చూస్తున్నామని, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు కోసం టిడిపి ధర్నాలు చేస్తోందని, ఆందోళనలు చేస్తే వదిలేస్తామా అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఇడి, ఐటి అక్రమాలను గుర్తించిన తర్వాతే తాము తదుపరి విచారణ చేశామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష, 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష శనివారం నుంచి ప్రారంభమై నవంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు అశ్రద్ధ చేయకుండా విజయవంతం చేయాలని కోరారు.

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించలేకపోతే ప్రత్యర్థి పార్టీ దాన్ని పక్కదోవ పట్టించే అవకాశం ఉందన్నారు. తద్వారా పార్టీకి, ప్రభుత్వానికి రావాల్సిన ప్రయోజనం రాకుండా పోతుందని చెప్పారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో పార్టీ నాయకులు తమ నాయకత్వ పటిమను రుజువు చేసుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసేందుకు ఉద్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష, 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమాలను బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నియోజకవర్గంలో నిర్వహించే పల్లె నిద్రకు అయ్యే ఖర్చునంతటినీ తానే భరిస్తానని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ పార్టీలో అసమ్మతికి ఎవరూ అతీతులు కాదని, తనపైనా అసమ్మతి ఉందని చెప్పారు. వైసిపి కోసం పనిచేయాలంటే పార్టీలో ఉండాలని, లేకుంటే బయటకు పోవాలని ఒకింత ఆగ్రహంతో అన్నారు. సమావేశంలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్‌కుమార్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఉద్యోగులకు మేలు చేసేందుకే జిపిఎస్

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో ఉద్యోగులకు మేలు చేసేందుకే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్)ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పుకొచ్చారు. నగరంలోని గుజరాతీపేట పట్టణ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పోషకాహార మాసోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశంలో పాత పింఛను విధానాన్ని అమలు చేస్తున్న రాష్ట్రాలేవీ లేవన్నారు. ఒపిఎస్‌ను అమలు చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అందుకే ఉద్యోగులకు మేలు చేకూర్చేలా జిపిఎస్‌ను తెచ్చామన్నారు. ఉద్యోగులు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. సమృద్ధిగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని, ఇందుకోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందిస్తోందని తెలిపారు. ఆధునిక సమాజంలో ఆహారపు అలవాట్లు మారడం వల్ల అనేక రుగ్మతలకు లోనవుతున్నారని, శారీరక శ్రమ తగ్గడం, సమతుల ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోకపోవడం వల్ల అనారోగ్యాల పాలవుతున్నారని చెప్పారు. ఆహారపు అలవాట్లను మార్చుకుని బలమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా వైసిపి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు ప్రజలకు ఆర్థికంగా భరోసా కల్పించామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, అర్బన్ సిడిపిఒ శోభారాణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్లు ఎం.వి పద్మావతి, పైడిశెట్టి జయంతి, వైసిపి నాయకులు గులోనా, పైడి రాజారావు, మండవిల్లి రవి, అంధవరపు సంతోష్, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వపరంగా మంచి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ లైవ్ స్టాక్‌మిషన్ జిల్లాస్థాయి అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా కోళ్లు, మేకలు, గొర్రెలు, పందుల పెంపకానికి 50 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మిషన్‌ను ఔత్సాహికులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యూనిట్ వ్యయంలో సగం సబ్సిడీ, 30 శాతం వరకు రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యాపారం లాభదాయకమైనప్పుడే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారన్నారు. నాణ్యమైన, శుచి శుభ్రతతో మాంసం ఉత్పత్తులను లాభసాటిగా అమ్ముకునేలా వ్యాపారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం శాఖాపరంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులైన గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపాక చిన్నారావు, సభ్యులు బూర పాపారావు, పైసాగి అప్పలస్వామిని అభినందించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ యాదవులు ఇలాంటి పథకాలను వినియోగించుకుని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ రాయితీ పథకాలను వినియోగించుకుని లాభసాటి వ్యాపారం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పశు పోషణ ముఖ్యాంశాలు పేరిట ముద్రించిన బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించారు. పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో అగ్రి మిషన్ సభ్యులు గొండు రఘురాం, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డాక్టర్ శిమ్మ నేతాజీ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం. సూర్యకిరణ్, పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్లు ఎం.జగన్నాథం, వి.జయరాజ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.మన్మథరావు, టి.పి మనోజ్ కుమార్, నోడల్ అధికారి పి.సూర్యం తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అప్పలరాజు

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

1, 2 తేదీల్లో ఆదిత్యునికి కిరణస్పర్శ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అక్టోబరు 1, 2 తేదీల్లో అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకనున్నాయని ఆలయ ఇఒ వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. ఏటా మార్చి, అక్టోబరులో రెండుసార్లు ఆ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని చెప్పారు. 1, 2 తేదీల్లో సూర్యకిరణాలు తాకనున్న నేపథ్యంలో సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

సందర్శించిన ఐటి అదనపు కమిషనర్

అరసవల్లి ఆదిత్యుని ఆలయాన్ని ఆదాయపుపన్ను శాఖ అదనపు కమిషనర్ ప్రసాద్ సతీసమేతంగా సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతించారు. స్వామి వారి సేవల్లో పాల్గొన్న అనంతరం అనివెట్టి మండపంలో వారికి శేషవస్త్రాలను కప్పి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి.ఎస్ చక్రవర్తి పాల్గొన్నారు.

‘స్పందన’ అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - ఆమదాలవలస

జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పెన్షన్లు, వైఎస్ఆర్ బీమా కోసం 11 వినతులు, భూ సంబంధిత సమస్యలపై 10, గృహ నిర్మాణ సంబంధిత సమస్యలపై 6, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ తదితర శాఖలపై మరో ఎనిమిది అర్జీలు వచ్చాయి. మొత్తంగా 49 అర్జీలు వచ్చాయి. వారసత్వంగా వచ్చిన జిరాయతీ భూములను చుక్కల భూముల కింద నమోదు చేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బొడ్డేపల్లిపేటకు చెందిన రైతులతో కలిసి మాజీ కౌన్సిలర్ మామిడి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. సంబంధిత భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, పాసు పుస్తకాలు అన్నీ ఉన్నాయని తెలిపారు. విచారణ చేసి న్యాయం చేయాలని డిఆర్ఒ తహశీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, ఆర్‌డిఒ బి.శాంతి, ఎఎస్‌పి జె.తిప్పేస్వామి, డిఎస్‌పి వై.శృతి, తహశీల్దార్ ఎస్.గణపతిరావు, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో విద్యా బోధన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పాఠశాలల్లో విద్యార్థులకు మతఛాందస, మూఢ నమ్మకాలకు దూరంగా శాస్త్రీయ దృక్పథం ఉన్న విద్యను అందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు. ఆనందపురం మండల పరిషత్ స్కూల్లో భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ‘అధ్యయనం - పోరాటం’ అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, వారి వీరోచిత పోరాట స్ఫూర్తిని తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు అవగాహన సదస్సులు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

14,324 మందికి వాహన మిత్ర

- **లబ్ధిదారుల ఖాతాల్లో రూ.14.32 కోట్లు జమ**
- **కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వాహన మిత్ర పథకం కింద జిల్లాలో 14,320 మందికి రూ.14.32 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ వాహన డ్రైవర్లకు వాహన మిత్ర కింద రూ.పది వేల ఆర్థికసాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడలో బటన్ నొక్కి ఖాతాల్లోకి నిధులు జమ చేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వాహన డ్రైవర్లకు ఇన్సూరెన్స్, మరమ్మతులు చేయించుకుని వాహనం కండీషన్‌లో ఉంచుకునేందుకు ఈ ఆర్థికసాయం ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ వాహన డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అనంతరం నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఉప రవాణా కమిషనర్ ఎన్.శివరాం ప్రసాద్, ఆర్‌టిఒ మంగాదేవి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి.వి గంగాధర్, ఎంవిఐ గోవిందరాజులు, వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ప్లానింగ్ ప్రక్రియ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్లానింగ్ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా అన్ని గ్రామాల్లోనూ చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి చిట్టిరాజు ఆదేశించారు. నగరంలోని డ్వామా కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎపిఒలు, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లతో ప్లానింగ్ ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్షేత్రస్థాయిలో పనుల గుర్తింపు, అంచనాలు వేసే కార్యక్రమాన్ని అక్టోబరు రెండో తేదీ నుంచి చేపట్టాలని ఆదేశించారు. పనుల గుర్తింపు ప్రక్రియలో గ్రామస్తులను భాగస్వామ్యం చేసి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. సాధారణ పూడికతీత పనులతో పాటు ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులకు అనుగుణంగా అన్నిరకాల పనులు చేపట్టేందుకు వీలుగా విభిన్న పనులను గుర్తించి అంచనాలు తయారు చేయాలన్నారు. అనంతరం ప్లానింగ్‌పై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో డ్వామా ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఎపిడిలు పంచాది రాధ, మురళీకృష్ణ, లోకేష్, ఎపిఒలు, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

ప్రయోగాలపై విద్యార్థులకు తర్ఫీదు

మాట్లాడుతున్న దుర్గారావు

పలాస : ఇంటర్ విద్యార్థులకు జంతు, వృక్ష, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలపై తర్ఫీదు ఇవ్వాలని ఇంటర్మీడియట్ జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి దుర్గారావు అన్నారు. కాశీబుగ్గలోని ఒక కళాశాలలో టెక్కలి, పలాస డివిజన్ల ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రయోగాలపై తరగతులు నిర్వహించాలని, దాంతోపాటు అబ్జర్వేషన్ పుస్తకాలు, హాజరు పట్టిక, రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. త్రిసభ్య కమిటీ సభ్యులు సందర్శించే సమయంలో ఎలాంటి తప్పులు కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటర్ బోర్డు ప్రకారం సిలబస్‌లు, ప్రయోగాలు పూర్తి చేసేలా శ్రద్ధ వహించాలన్నారు. పలాసలో ఇంటర్ మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్స్ కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆర్ఐఒ హామీనిచ్చారు. సమావేశంలో త్రిసభ్య కమిటీ సీనియర్ సభ్యులు ఆమదాలవలస ప్రిన్సిపాల్ శ్యామసుందర్, చింతాడ శరత్‌బాబు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్స్ రమేష్ పట్నాయక్, రజని కుమారి, వైకుంఠరావు, బి.మోహనరావు, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AMADALAVALASA O.S.72/2022

Between: **A.P. Grameena Vikas Bank,** Akkulapeta Branch, Rep. by its Branch Manager. --Plaintiff
And:
Boddepalli Swetha --Defendant

NOTICE

To,
Boddepalli Swetha, W/o. Prasada Rao, aged 40 years, Cultivation,R/at Door No.3-79, Loddalapeta (V), Belamam Post, Amadalavalasa Mandal, Srikakulam District.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the same is stands posted to **19.10.2023 at 10.30 A.M.** for yours' appearance. On that day you shall personally or through an Advocate attend before the above named Hon'ble Junior Civil Judge court, Amadalavalasa, failing which the matter will be heard and determined in yours' absence ex-parte as per law.

By Court Order

CH. SATYANARAYANA
Advocate for Plaintiff,
Amadalavalasa,
Cell No.9848098139.

జయకృష్ణను అభినందిస్తున్న మధుసూధనరావు

రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థికి బంగారు పతకం

శ్రీకాకుళం అర్బన్ : విజయవాడలో ఇటీవల మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో ఉన్న విశాఖ స్కూల్ 10వ తరగతి విద్యార్థి జయకృష్ణ బంగారు పతకం సాధించాడు. పోటీల్లో విజేతగా నిలిచి శ్రీకాకుళం చేరుకున్న జయకృష్ణను పాఠశాల చైర్మన్ డాక్టర్ కమ్మినాన మధుసూధనరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులలో క్రమశిక్షణ కలిగిన జయకృష్ణ రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మధ్య ప్రదేశ్‌లో అక్టోబరు2 న జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు జయకృష్ణ ఎంపికైనట్టు తెలిపారు. అక్కడ కూడా విజయాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు.

సాయి స్వర్ణ ప్యాలస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సరసమైన ధరలు స్వర్ణ ప్యాలస్ ప్రత్యేకత

నరసన్నపేట : నరసన్నపేట పట్టణంలో నాణ్యతే ప్రామాణికంగా, కొనుగోలుదారులకు సౌలభ్యమైన ధరలకు బంగారు ఆభరణాలు అందించడమే సాయిబాబా పెరల్స్ వారి స్వర్ణ ప్యాలస్ ప్రత్యేకత అని ఎమ్మెల్యే ధర్మాన కష్ణదాస్ అన్నారు. శుక్రవారం నరసన్నపేటలో శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద సాయి స్వర్ణ ప్యాలస్ నూతన షాపును ఆయన చేతులు మీదుగా ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాపారానికి అందరి సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాజమానులైన నానాజీ బ్రదర్స్, వైసిపి నాయకులు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ఆరంగి మురళి, పోలాకి ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయిడు, వైసిపి నాయకులు కణితి కృష్ణారావు, పాకోటి రాజారావు, సర్పంచ్ బి.శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాలికలకు రక్షణ కల్పించాలి

పలాస : బాలికలకు రక్షణ కల్పించాలని, బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ కె.శివాజీ అన్నారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్‌లైన్ ఆధ్వర్యంలో పిల్లలకు రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా 1098 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. చైల్డ్ లేబర్, చైల్డ్ బెగ్గింగ్ వంటి వాటికి గురికాకుండా ప్రతి విద్యార్థి చక్కగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఐసిపిఎస్ సామాజిక కార్యకర్త జనార్దన్, సూపర్వైజర్లు జాస్మిన్ కుమారి, భాగ్యలక్ష్మి, సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి, విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్లును ఉపసంహరించుకోవాలి

టెక్కలి రూరల్ : గిరిజనులు కాని, ఎటువంటి రాజ్యాంగ ప్రమాణాలు లేని బోయ, వాల్మీకులకు మద్దతుగా అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రాష్ట్ర వైసిపి ప్రభుత్వం వెనువెంటనే వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బొంతు అప్పారావు డిమాండ్ చేశారు. శుక్రవారం టెక్కలి మండలం మేఘవరం పంచాయతీ జక్కరపేట ఆదివాసీ గిరిజన గ్రామంలో బోయ, వాల్మీకిలకు మద్ధతుగా రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని నిరసన చేపట్టారు. అనంతరం అప్పారావు మాట్లాడుతూ రాజ్యంగ ప్రమాణాలున్న గిరిజనులను కాదని బిసిఎ జాబితాలో ఉన్న బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలుపుతామని అసెంబ్లీ తీర్మానం చేయడం ఆదివాసీలను వంచించడమేనని విమర్శించారు. తీర్మానాన్ని రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పరిధిలో సంతబొమ్మాళి టౌన్ ఫీడర్‌కి సంబంధించి కండక్టర్ మార్పు చేస్తున్న కారణంగా సంతబొమ్మాళి టౌన్‌కి మాత్రమే శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని టెక్కలి ఇఇ జి.శంకర రావు, డిఇ సంపతిరావు శ్రీనివాస్ రావు, సంతబొమ్మాళి ఎఇ ఎం.శివ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నవోదయకు విద్యార్థిని ఎంపిక

పలాస : దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 29న నిర్వహించిన జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష లో కాశీబుగ్గకు చెందిన జగన్ కోచింగ్ సెంటర్ విద్యార్థిని మంగి. జస్మితా ఎంపికైంది. జవహర్ నవోదయ విద్యాలయం (వెన్నెలవలస) నుంచి ఈ మేరకు సమాచారం అందింది. ఎంపిక పట్ల కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మద్దిలి జగన్, అధ్యాపక బందం విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రశంసించారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

పలాస : శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన చెస్ పోటీల్లో పలాస మండలం రామకృష్ణాపురం సత్య సాయి విద్య విహార్‌లో ఏడో తరగతి చదువుతున్న కల్పక్ హర్ష కెథన్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు సత్య సాయి విద్య విహార్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు తెలిపారు. సత్య సాయి విద్యా విహార్ ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి అభినందనలు తెలిపారు.

శీతల పానీయాలను తనిఖీలు చేస్తున్న అధికారులు

తయారీ కేంద్రాల తనిఖీ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

కవిటి : రోగాలు 'కొని' తెచ్చుకుంటున్నాం అంటూ శుక్రవారం ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. విజిలెన్స్ సిఐ సతీష్, ఫుడ్ సేఫ్టీ అధికారి కె.లక్ష్మి ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని పలు శీతల పానీయ కేంద్రాలు, షాపులు తనిఖీ చేసి నమూనాలు సేకరించారు. అనంతరం వీరు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి హాని కలిగించే ఎటువంటి విక్రయాలు జరిపినా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కోతుల నియంత్రణకు చర్యలు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో విపరీతంగా పెరిగిన కోతుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ రమేష్ తెలిపారు. కోతుల నియంత్రణకు ఇటీవల మున్సిపల్ కౌన్సెల్ సమావేశంలో సభ్యులు నిధులు కేటాయింపునకు ఆమోద ముద్ర వేయడంతో కోర్టు ఆవరణలో బోను పెట్టి కోతులు పట్టుకున్నారని చెప్పారు. ఆ కోతులను వైఎస్ఆర్ కళ్యాణమండపం ప్రాంగణంలో ఉంచామని, వాటిని అడవిలోకి

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

మండలంలో హరిశ్చంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూక లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్కూల్ గేమ్స్ నెట్‌బాల్, రగ్బీ పోటీలలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎన్. భవానిప్రసాద్, అండర్-14 నెట్‌బాల్, కె. మణికంఠ అండర్ -14 రగ్బీ, ఎం. విజయ్‌కుమార్ విజయం సాధించి శ్రీకాకుళం జిల్లా జట్టులో చోటు సంపాధించారు. వీరు త్వరలో జరగబోవు 67వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలలో కూడా విజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పిఇటి నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

బూర్జ: త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మండలంలోని పాలవలస పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రతాప రుద్రుడు శుక్రవారం తెలిపారు. పాఠశాలలో చదువుతున్న బస్సు కుమారస్వామి, ఎల్లంకి సతీష్‌లు అండర్-17 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే చల్లా మోహన్ కుమార్ టేబుల్ టెన్నిస్ కు ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అలాగే

రాష్ట్రస్థాయి పోటీలకుఎంపికైన విద్యార్థులు

ఓవిపేట ఆదర్శ పాఠశాల విద్యార్థి బి.దేనుక స్టేట్ చెస్, చింతాడ అనన్యశ్రీ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తెలిపారు.

ఇచ్ఛాపురం: ఇటీవల శ్రీకాకుళం, టెక్కలి డివిజన్‌లలో ఎస్‌జిఎఫ్ సెలక్షన్లు జిల్లా స్థాయిలో వివిధ మండలాల పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎంపికలు. నిర్వహించారు. ఈ ఎంపికలో ఇచ్ఛాపురం మండలంలోని పురుషోత్తపురం మోడల్ స్కూల్ నుంచి విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెస్ విభాగం నుంచి సిహెచ్ చైతన్య (7వ తరగతి), యు.లిఖిత్ రెడ్డి (8 వ తరగతి) అండర్ 14 విభాగానికి ఎంపికయ్యారు. స్కిప్పింగ్ విభాగంలో ఎ. గణేష్ (7 వ తరగతి) పి. సుధీర్ (10 వ తరగతి) అండర్ 14 అండర్ 17 విభాగం నుంచి ఎంపికయ్యారు. బ్యాడ్మింటన్ విభాగంలో కీర్తి ప్రసన్న (8వ తరగతి) అండర్ 14 స్టాండ్ బై గా నిలిచింది. రగ్బీ విభాగంలో పి. దేవకి (9వ తరగతి) అండర్ 17 భాగం నుంచి స్టాండ్ బై గా నిలిచింది. ఎంపికైన విద్యార్థులందరూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు సిద్ధపడుతున్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి. శివప్రసాద్, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం. సురేష్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జి. అశోక్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ అనూష, పిడి సుధాకర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు విజేతలను అభినందించారు.

పొందూరు: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు సంబంధించి పొందూరు మండలం తాడివలస జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు దవల పెంటయ్య శుక్రవారం తెలిపారు. రాష్ట్రస్థాయి జుడో పోటీలకు ఐదుగురు విద్యార్థులు, సాఫ్ట్‌బాల్ పోటీలకు నలుగురు, చెస్ పోటీలకు ముగ్గురు, వాలీబాల్ పోటీలకు ఒకరు తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సర్పంచ్ తమ్మినైన మణెమ్మ, ఎంపిటిసి సువ్వారి దివ్య, పిఎంసి ఛైర్మెన్ తమ్మినైన ప్రసాదరావు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

నగర అభివృద్ధికి ప్రాధాన్యం : మంత్రి ధర్మాన

రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగా తాగునీటి అవసరాలు, రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ వంటి మౌలిక వసతులను సమకూరుస్తున్నామని రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం నగరంలోని స్టేట్‌బ్యాంకు కాలనీలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరం విస్తరిస్తోందని, అందుకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజలు కూడా తనకు సహకరించి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. పరిశుభ్రత గల నగర పౌరులు జీవించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నిర్మించిన రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సరంక్షించే బాధ్యతలను స్థానికులకు అప్పగించాలని ఆయన సూచించారు. కార్పోరేషన్ సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, డిసిఎంఎస్ చైర్మన్ గొండు కష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మెంటాడ పద్మావతి, నగర వైసిపి అధ్యక్షులు సాదు వైకుంఠరావు, అల్లు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సహకార సంఘానికి ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి - పోలాకి

అభివద్ధి పథంలో పోలాకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (సొసైటీ) పరుగులు తీస్తోందని, ఉత్తరాంధ్రలోనే ఉత్తమ సొసైటీగా గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎంఎల్ఎ ధర్మాన కష్ణదాస్ అన్నారు. శుక్రవారం వెదుళ్లవలస గ్రామంలో సొసైటీ కార్యాలయం వద్ద డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తమ ప్రభుత్వం వ్యవసాయం, విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అనంతరం సొసైటీలో ఇన్సూరెన్స్ వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

కొత్తగా ఏడు బ్యాంకు శాఖల ఏర్పాటు

జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ సిఇఒ వరప్రసాద్ రావు మాట్లాడుతూ జిల్లాలో 2023-24 సంవత్సరంలో మరో ఏడు బ్యాంకులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పోలాకి, నందిగాం, కంచిలి, ఎచ్చెర్ల, పూండి, కొల్లివలస, సంతబొమ్మాళి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీల ద్వారా విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోవడం కోసం రుణాలు ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది జిల్లాలో 11 మందికి రూ..2.6 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ సిఇఒ బి.రాంబాబు, నోడల్ అధికారి బసవలింగం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తుల సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి- సోంపేట

గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని బారువా ఎస్ఐ ఎస్.చిరంజీవి అన్నారు. సోంపేట మండలంలోని కొర్లాం గ్రామ సచివాలయంలో శుక్రవారం సాయంత్రం దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కొర్లాం పంచాయతీలో ఎక్కువగా చైన్స్ స్నాచింగ్ డబ్బులు, బంగారం, ద్విచక్ర వాహనాల దొంగతనాలు జరుగుతున్నాయని, గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినా..అనుచిత సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇప్పటికే పలుచోట్ల సిసి కెమెరాలు పెట్టడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తామాడ వాసుదేవరావు, ఫీల్డ్ అసిస్టెంట్ తామడ మోహన్, గ్రామపెద్దలు పి.సోమేష్, రామస్వామి, ఢిల్లీరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ చిరంజీవి

మున్సిపాలిటీకి మాయని మచ్చ

- 311 దుకాణాలు మూసివేతపై దువ్వాడ ఆగ్రహం
- దుకాణాలు మూసివేతపై తీర్మానం వాయిదా: చైర్మన్

ప్రజాశక్తి - పలాస

జిల్లాలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా పలాస మున్సిపాలిటీకి పేరు ఉందని, అటువంటి వాణిజ్య కేంద్రంలో గత మూడేళ్లుగా 311 దుకాణాలు మూతపడడం ద్వారా రూ.13.90 లక్షలు ఆదాయం కోల్పోవడం మున్సిపాలిటీకి మాయని మచ్చగా మిగిలిపోయిందని కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ దుకాణాలు మూసివేతకు ప్రధానంగా కెటి రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన జరగడమే కారణమన్నారు. కెటి రోడ్డు పనులపై మున్సిపల్ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమే మరో కారణమన్నారు. దీన్నిపై మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ 311 దుకాణాలు మూసివేతపై రీ సర్వే చేస్తామని, అందుకు ఈ అంశం వాయిదా వేస్తున్నామన్నారు. కౌన్సిలర్ పిచ్చుక అజయ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రశ్నించగా దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు స్పందిస్తూ టౌన్ ప్లానింగ్ విభాగంలో అనేక లోపాలున్నాయని, కమిషనర్, చైర్మన్ దృష్టికి రాకుండా సచివాలయ సిబ్బంది వారి సచివాలయ పరిదిలో కాకుండా వేరే సచివాలయంలో నిర్మాణాలు చేపడుతున్న భవనాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సదరం ధ్రువపత్రాలు అర్హులకు కాకుండా అనర్హులకు జారీ చేస్తున్నారని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్ బోర కృష్ణారావు మాట్లాడుతూ తనకన్నా వెనుక పెట్టిన పనులు జరుగుతున్నాయని, తన వార్డులో టెండర్లు వేసినా ఎందుకు పనులు చేయడం లేదని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమావేశంలో ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్

దీనిపై చైర్మన్ మాట్లాడుతూ టెండర్లు వేసి పనులు చేయని కాంట్రాక్టర్లకు బ్లాక్ లిస్టులో పెట్టి పనులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ టి నాగేంద్ర కుమార్‌ను ఆదేశించారు. ఆర్మీ ఉద్యోగులు ఇళ్లకు పన్ను రాయితీపై దరఖాస్తు చేసిన వారిని ఎందుకు గుర్తించడం లేదని కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్ ప్రశ్నించగా ఆర్మీ ఉద్యోగులు వారి ఇళ్లను ఇతరులకు అద్దెకు ఇవ్వడంతో రాయితీ ఇవ్వలేకపోతున్నామని ఆర్ఐ అప్పలస్వామి వివరణ ఇచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, విప్ దుర్గా శంకర్ పండా, కౌన్సిలర్లు సవర సోమేశ్వరరావు, బెల్లాల శ్రీనివాసరావు, గుజ్జు జోగారావు, సనపల సింహాచలం, శార్వాణి గీత, మున్సిపల్ ఎఇఇ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కౌన్సిలర్లు బహిష్కరణ

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని టిడిపి కౌన్సిలర్లు బహిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ స్కాం జరిగితే ముఖ్యమంత్రికి సంబంధం ఏమిటని, అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా చంద్రబాబును రిమాండ్‌కు పంపడం వైసిపి కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. ఆయనతోపాటు టిడిపి కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ, డిక్కిల ఆనంద్, జోగ మల్లి, జ్యోతి నాయక్, దొక్కరి తులసి, తంగుడు ఆశారాణి, సప్ప అమ్మోజి ఉన్నారు.

ధర్మానదే తుది నిర్ణయం

అక్టోబర్ 9 డెడ్‌లైన్ తేల్చి చెప్పిన భాదిత రైతులు

ప్రజాశక్తి- టెక్కలి

మూలపేట గ్రీన్ ఫీల్డు పోర్టు అనుసంధాన రహదారి నిమిత్తం నిర్మాణం చేపట్టనున్న రోడ్డు నిర్మాణం విషయంలో తలెత్తిన వివాదం సమస్య రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టిలోకి రైతు ప్రతినిధులు తీసుకువెళ్లారు. మండలంలోని బన్నువాడ, మేములాడ, మోదుగువలస గ్రామానికి చెందిన రైతులు భూములు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నష్టపరిహారం వివక్షతతో కూడి ఉండడం, రైతుల అభిప్రాయాలకు రెవిన్యూ ఆధికారులు స్పష్టత నివ్వకపోవడం, రోడ్డు నిర్మాణం చేపట్టినప్పుడు చేపట్టిన నిర్మాణాల వలన పంట పొలాలు ముంపు బారిన పడతాయన్న రైతుల వాదనలను అంగీకరించకపోవడం వంటి ప్రధానమైన సమస్యలపై కొంతమంది రైతులు కోర్టుని ఆశ్రయించిన నేపథ్యంలో సమస్య జటిలమైంది. ఈ నేపథ్యంలో రెవిన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావుని రైతు ప్రతినిధులు విజయవాడలో కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఇదిలా ఉండగా పోర్టు రోడ్డు నిర్మాణం ఆలస్యం ఆవుతుండడం, రైతులు భూములు ఇవ్వకపోవడం వంటి కారణాలతో నిర్మాణం ఆలస్యం ఆవుతున్న నేపథ్యంలో జిల్లా జాయింట్ కలక్టర్ నవీన్ దృష్టి సారించి టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమార్‌తో చర్చించారు. ఈ మేరకు వాస్తవ పరిస్థితిని పరిశీలించిన సబ్‌కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని రైతులు తీసుకోని భూముల్ని అప్పగించాలని లేనిపక్షంలో రైతులకు కేటాయించిన నష్టపరిహారాన్ని బ్యాంకులో జమ చేసి పోలాలను తీసుకుంటామని రైతులకు తెలియజేయడంతో సమస్య రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టిలో ఉన్న కారణంగా గడువు కావాలని కోరడంతో అక్టోబర్ 9వ తేదీ డెడ్‌లైన్‌గా నిర్ణయిస్తు రెవిన్యూ ఆధికారులు వద్ద రైతుల ప్రతినిధులు అంగీకరించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు నిర్ణయం మేరకు రైతుల సమస్య పరిష్కారం కానుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం, రైతులు కోరుతున్న నష్టపరిహారానికి మధ్య మార్గంగా మరో పరిహారాన్ని ధర్మాన ప్రకటించనున్నట్లు సమాచారం. దీనిపై రైతులు ఏ విధంగా స్పందించనున్నారా ఆనేది వేచిచూడాలి.

శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు

ప్రజాశక్తి - రణస్థలం

జగనన్న కాలనీలో ఇళ్లతోపాటు గ్రామాల్లో సొంతంగా నిర్మించుకున్న ఇళ్ల బిల్లులు మంజూరు శరవేగంగా చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎచ్చెర్ల నియోజకవర్గం నాలుగు మండలాల హౌసింగ్ అధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు త్వరితగతిన పరిష్కరించి లబ్ధిదారులు ఇల్లు కట్టుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పేదవాడు సొంత ఇంటి కళ నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్పిటిసి టొంపల సీతారాం, రణస్థలం, లావేరు మండలం ఎంపిడిఒలు రమణమూర్తి, సురేష్, హౌసింగ్ పిడి అప్పారావు, హౌసింగ్ ఎఇలు మోహన్ రావు, అప్పలనాయుడు, రాజేంద్రప్రసాద్, రమేష్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు మహంతి చిన్నరామునాయుడు, వైసిపి నాయకులు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అటెండర్ అసభ్య ప్రవర్తనపై విచారణ

ప్రజాశక్తి - ఆమదాలవలస

పట్టణంలోని మోనింగి వారి వీధిలో ఉన్న వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న కిమిడి రాజా రమేష్ ఆసుపత్రికి వచ్చే రోగులపై, సిబ్బందిపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు పట్టణంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులపై దుర్భాషలాడుతూ వీరంగం సృష్టిస్తున్నాడని 15, 16 వార్డులకు చెందిన ప్రజలు డిఆర్ఒకు ఆయనపై ఫిర్యాదు చేశారు. వైద్యుడిని కలిసి తమ ఆరోగ్య సమస్యలను చెబుదామంటే ఆయనను కలవనీయకుండా అడ్డుకుంటున్నాడని, రోగులపై విరుచుకుపడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్టాఫ్‌నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న లింగుబేరి జ్యోతి నాలుగు రోజుల క్రితం అటెండర్ రాజా రమేష్‌పై వైద్యాధికారికి ఫిర్యాదు చేసింది.

తాను ఎక్కడికి వెళ్తే అక్కడకు వచ్చి ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీసి వేధిస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా ఈయన వైఖరిపై హెల్త్ సెంటర్ పరిధిలో పనిచేస్తున్న సుమారు పదిమంది నర్సులు, ఆశా వర్కర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. రాజకీయ పలుకుబడి ఉండడంతో ఎన్ని ఫిర్యాదులు చేసిన ఈయనపై కనీస చర్యలు చేపట్టడం లేదని పలువురు వాపోతున్నారు. శుక్రవారం డిఆర్ఓ కు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన ఆదేశాలతో అదనపు జిల్లా వైద్యాధికారి అనురాధ అర్బన్ హెల్త్ సెంటర్‌కు వచ్చి సిబ్బందిని ప్రశ్నించి రమేష్‌పై విచారణ చేపట్టారు. బాధితులను పూర్తిస్థాయిలో విచారించి రమేష్‌పై చర్యలు తీసుకుంటామని విలేకరులకు తెలిపారు.

108 వాహనం బోల్తా

పొందూరు : మండలం లోలుగు వద్ద గురువారం అర్ధరాత్రి సంతకవిటి మండలానికి చెందిన 108 వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. సంతకవిటి నుండి జ్వరంతో బాధపడుతున్న మహిళను శ్రీకాకుళం తీసుకువెళ్తుండగా లోలుగు కాలనీ సమీపంలో మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 108 సిబ్బందితో పాటు మహిళకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే మరో వాహనంతో శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆమెను తరలించి చికిత్సను అందించారు. బోల్తాపడిన 108 వాహనాన్ని జెసిబి సహాయంతో పైకిలేపి మరమ్మతుల కొరకు విశాఖపట్నం తరలించారు.

వ్యాపారవేత్త రాజేష్ మృతి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త ప్రత్తి రాజేష్ (49) అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెయిన్ రోడ్డులో మణి గోపాల్ ఎంటర్ ప్రైజెస్ పేరుతో అతి పెద్ద షో రూం నిర్వహిస్తున్న రాజేష్ దాసన్నపేటలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం తలుపులు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు వచ్చి బలవంతంగా తలుపులు తెరిపించి చూడగా హాల్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మతి చెందడాన్ని గుర్తించారు. ఫ్యాన్‌కు ఉరి వేసుకుంటే వ్యక్తి కాళ్లకు తీవ్ర రక్తస్రావం ఎందుకు అయిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు, ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పట్టణ ఎస్ఐ గోవిందరావు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. మృతుడు రాజేష్‌కు పట్టణంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ మంచి సత్సంబంధాలు కలిగి ఉండేవారని స్థానికులు తెలిపారు. మృతునికి భార్యతో గత కొంతకాలంగా మనస్పర్థలు ఉన్నాయని సన్నిహితులు చెబుతున్నారు. ఈయనకు భార్య సునీత, కుమార్తె హిమాజ, అబ్బాయి కార్తికేయ ఉన్నారు.

రాజేష్ (ఫైల్)

వ్యక్తి ఆత్మహత్య

నందిగాం : మండలం పెంటవూరు గ్రామానికి చెందిన సనపల వినయ్ అలియాస్ సాయికుమాం (19) శుక్రవారం తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. తండ్రి సోమేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగామ ఎస్ఐ మహమ్మద్ అమీర్ అలీ కేసు నమోదు చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఇంటర్మీడియట్ చదువుకోగా మతునికి తల్లి భారతి ఉన్నారు.

పెద్ద పద్మాపురంలో భూ రీ సర్వే

మెళియాపుట్టి : భూ రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి. సరోజిని అన్నారు. మండలంలోని పెద్ద పద్మపురంలో శాశ్వత భూ హక్కు, భూ సర్వేను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సర్వే వల్ల గతంలో సాగు చేసి సాగు పత్రాలు లేని వారికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు కార్యక్రమంలో ఆర్ఐ వైకుంఠరావు, సర్వేయర్ చలపతిరావు, సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్, ఎంపిటిసి ప్రతినిధి ఉర్లన ఋషి, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

ఆమదాలవలస : స్థానిక ఎంఆర్‌సిని జిల్లా విద్యాశాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు, ఎంఆర్‌సి సిబ్బంది మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని డిఇఒ దష్టికి తీసుకువెళ్ళి వినతి పత్రం అందజేశారు. ఈ జీతంపైనే తమ కుటుంబ సభ్యులు తమపై ఆధారపడి ఉన్నారని, జీతాలను త్వరితగతిన మంజూరు చేసి తమను ఆదుకోవాలని విన్నవించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో జీతాలను మంజూరు చేస్తామన్నారు. ఈయనతో పాటు మండల విద్యాశాఖ అధికారి గెడ్డాపు రాజేంద్రప్రసాద్, ఎంఆర్‌సి సిబ్బంది బొడ్డేపల్లి నర్సింగరావు, కె. జ్యోతి, సిహెచ్ శైలజ, కె. ధనలక్ష్మి, ఆర్. అప్పారావు, పి. ప్రసాద్, డి శ్రీను, ఎస్ ప్రశాంత్ పాల్గొన్నారు.

అండగా ఉంటాం అధైర్యపడొద్దు

మాజీ మంత్రి గౌతు శివాజీ

ప్రజాశక్తి - పలాస

కాశీబుగ్గ శ్రీనివాస్ నగర్‌లో నివాసం ఉంటున్న టిడిపి నాయకులు యవ్వారి మోహనరావు ఇంటిపై వైసిపి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి గౌతు శివాజీ అన్నారు. శుక్రవారం యవ్వారి మోహనరావు ఇంటికి వెళ్ళి జరిగిన ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలకు తాము అండగా ఉంటామన్నారు. ఇంటిపై దాడి చేసిన వ్యక్తులకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి సీదిరి అప్పలరాజు ప్రాబల్యంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎల్లవేళలా అధికారం ఉండదని ఆ విషయం మంత్రి అప్పలరాజు తెలుసుకోవాలన్నారు. అదే పని తాము చేస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు శివాజీ సతీమణి విజయలక్ష్మి, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బడ్డ నాగరాజు, పైల చక్రధర్ టిడిపి నాయకులు ఉన్నారు.

రూ.80 వేలు పలికిన లడ్డూ

ప్రజాశక్తి - కొత్తూరు

స్థానిక పడాల వీధిలో నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం వినాయక నిమజ్జనంలో భాగంగా లడ్డు.వేలం పాట వినాయక ఉత్సవ కమిటీ నిర్వహించింది. వేలం పాటలో కుంటి భద్ర కాలనీ చెందిన జాయి.అప్పలనాయుడు హేమ లత దంపతులు 80 వేల కు లడ్డు వేలం పాటను దక్కించుకున్నారు. ఈ లడ్డును సర్పంచ్ పడాలకష్ణ వేణి చేతులు మీదుగా వేలం పాట దారులకు అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కె.రామారావు, కె.గోవిందరావు, రమణ, బి.జోగినాయుడు, సారిపిల్లి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.